మనం
నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం | 13 | సెప్టెంబర్ | 2025| పేజీ : 3



## అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరణ



2 లో

# యూరియా ఇవ్వండి మహాప్రభో!




- యూరియా కోసం రోడ్డెక్కిన అన్నదాతలు
- రైతుల కష్టాలు పట్టని ప్రభుత్వం...?
- గత 15 రోజులుగా ఇదే తంతు
- మండలానికి ఎంత యూరియా అవసరమో తెలపడంలో అధికారులు విఫలం
- పోలీసుల రంగ ప్రవేశం రైతులను శాంతింపజేసిన ఎస్సై
- ఒక్క బస్తా యూరియా కోసం పొద్దస్తమానం రైతుల పడిగాపులు

-పెన్ పహాడ్ , మనం న్యూస్

2 లో

# నానోకు మొగ్గు చూపని రైతులు



- ద్రవరూప ఎరువుపై అన్నదాతల అనాసక్తి
- అవగాహన కల్పించడంలో అధికారుల విఫలం
- తక్కువ ధర.. ఎక్కువ ఉపయోగం అయినా మొగ్గుచూపని అన్నదాతలు.
- రసాయన ఎరువులతో భూములు నిస్సారం

3 లో

-పెన్ పహాడ్ , మనం న్యూస్

## WANTED REPORTERS

మనం
జనం కోసం అక్షర యజ్ఞం..

రెండు తెలుగు రాష్ట్రాల్లో తనకంటూ ఓ ప్రత్యేకతను సంతరించుకుని ప్రజల గొంతుకై కొనసాగుతున్న మనం తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు విలేకరులు కావలెను. స్థానిక సమస్యలపై అవగాహన కలిగి తెలుగు బాషపై పట్టు ఉన్నవారు సంప్రదించగలరు..

కావలసిన ప్రాంతాలు

నల్గొండ జిల్లాలో: నల్గొండ ఆర్సీ - నార్కెట్ పల్లి, చిట్యాల, కట్టంగూర్, నకిరేకల్.., కేతేపల్లి, శాలి గౌరారం, తిప్పర్తి, కనగల్.
మిర్యాలగూడ ఆర్సీ - వేములపల్లి, దామరచర్ల, అడవి దేవులపల్లి, మాడ్గులపల్లి, నిడమానూరు, త్రిపురారం, అనుముల, తిరుమలగిరి, పెద్ద ఉరారం.
దేవరకొండ ఆర్సీ - కొండమల్లేపల్లి, పి ఏ పల్లి, గుండ్లపల్లి, చందంపేట, నీరుడు గొమ్ము, చింతపల్లి, గుర్రంపోడ్, గుడిపల్లి.
మునుగోడు ఆర్సీ - చందూర్, గట్టుపల్లి, నాంపల్లి, మర్రిగూడ.

యాదాద్రి భువనగిరి జిల్లా : ఆత్మకూరు ఆర్సీ, భువనగిరి ఆర్సీ, బీబీనగర్ ఆర్సీ.
అడ్డగూడెం, చౌటుప్పల్, భూదాన్ పోచంపల్లి, రామన్నపేట, సంస్థాన్ నారాయణ్ పూర్, మోత్కూర్, ఆత్మకూర్, గుండ్లపల్లి, రాజాపేట, తుంగతుర్తి.

విలేకరులు కావలెను ...

సంప్రదించాల్సిన నెంబర్లు
9346631006, 9391285007

# ఘనంగా సీతారాం వర్ధంతి



**తిరుమలగిరి, సెప్టెంబర్ 12 మనం న్యూస్:** తిరుమలగిరి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా నాయకులు కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. సీతారామయ్య చూరి చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కన్వీనర్ గుమ్మడవెల్లి ఉప్పలయ్య, మండల కమిటీ సభ్యులు కడెం లింగయ్య, వనం సోమయ్య, చిత్తలూరు సోమయ్య, నాయకులు త్రిపురాల సోమయ్య, పడమటింటి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# జీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత



**తుంగతుర్తి, సెప్టెంబర్ 12( మనం న్యూస్ ):** మండల కేంద్రానికి చెందిన భవన నిర్మాణ కార్మిక మండల అధ్యక్షుడు యలగందుల రమేష్ ఇటీవల మరణించడంతో ఆ కుటుంబానికి జీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం 50కేజీల బియ్యం అందజేశారు. అనంతరం యలగందుల రమేష్ కుటుంబ సభ్యులను జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ గోపగాని రమేష్ గౌడ్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట ఫౌండేషన్ సభ్యులు అంబటి ప్రసన్న, గోపగాని వెంకన్న గౌడ్, పోలేపల్లి అశోక్, బొంకూరి రాంబాబు, కొండగడుపుల ప్రశాంత్, పోలేపల్లి కిరణ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు లేని భారత్ నిర్మాణమే లక్ష్యం




**పెన్ పహాడ్, సెప్టెంబర్ 12 (మనం న్యూస్):** బాల్య వివాహల నిరోధక చట్టం 2006 ప్రకారం భారత దేశంలో బాల్యవివాహలు లేని భారత్ గా నిర్మించడమే లక్ష్యంగా యాక్షన్ ఫర్ ఇంటిగ్రెటెడ్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సంస్థ పనిచేస్తుందని కమ్యూటీ సోషల్ మొబ్లైజర్ వగ్గు సోమన్న అన్నారు శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మసీద్, అష్టలక్ష్మీ దేవస్థానంలో భక్తులకు అవగహన కల్పించి వారిచేత ప్రతీజ్ఞ చేయించి మాట్లాడారు అమ్మాయికి18 సంవత్సరాలు,అబ్బాయికి 21 సంవత్సరాల లోపు వివాహం జరిపించడం నేరమని అలాంటి వాటిని ప్రోత్సహించిన వారికి చట్టరీత్యా 2 సంవత్సరాల జైలు శిక్ష,లక్ష రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు బాల్య వివాహాలు జరుగుతున్నాయని తెలిసిన వెంటనే చైల్ హెల్ప్ లైన నెంబర్ 1098 కు సమాచారం అందించాలని కోరారు ఈ కార్యక్రమంల పురోహితులు శివకృష్ణశర్మ, మౌలానా ముత్తి సాబ్, కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్స్ జి వెంకటేష్, పి ఎలేందర్, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు...

# అదనపు కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరణ



**సూర్యాపేట, సెప్టెంబర్ 12 (మనం ప్రతినిధి):** జిల్లా అదనపు కలెక్టర్ గా నియామకమైన కొలనుపాక సీతారామారావు.జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. అదనపు కలెక్టర్ (రెవిన్యూ )గా ఆయన కలెక్టరేట్లోని తన చాంబర్లో బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల నల్గొండ జిల్లా స్పెషల్ కలెక్టర్ ( ఐ క్యాడ్ ) గా విధులు నిర్వహిస్తూ,రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు అదనపు కలెక్టర్(రెవిన్యూ) గా సూర్యాపేట కు బదిలీ పై వచ్చారు.

# ఉపాధ్యాయులు బోధనలో సాంకేతిక డిజిటల్ పరికరాలను వినియోగించాలి

- **కోదాడ మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్**




**కోదాడ, సెప్టెంబర్ 12(మనం న్యూస్):** స్థానిక పిఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం భౌతిక శాస్త్రం కాంప్లెక్స్ ఏర్పాటు చేసినారు. ఈ సమావేశంలో కోదాడ మండల విద్యాధికారి పాల్గొని మాట్లాడినారు. ఉపాధ్యాయులు పాఠ్యాంశాల బోధనలో సాంకేతికత డిజిటల్ పరికరాలను వినియోగించుకుని విద్యార్థులకు సులభతరంగా అర్థవంతంగా బోధన చేయాలని కోరారు. అనంతరం భౌతిక శాస్త్రంలో సెప్టెంబర్ నెలలో రిటైర్మెంట్ పొందనున్న సందర్భంగా రాపర్తి రామ నర్సయ్యను వారి శిష్యులు నేటి భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్పిలు రాజమహేందర్, శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యూరియా ఇవ్వండి

# మహాప్రభో..!



మొదటిపేజీ తరువాయి...

ఆరు కాలం కష్టపడి పంటలు పండించే రైతుకు అర్థాకలే మిగులుతోంది వరి పత్తి పంట సాగుచేసిన రైతులకు ఆదిలోనే పచ్చ కష్టాలు తప్పడం లేదు యూరియా బస్తాల కోసం నాన్న తంటాలు పడుతున్నారు పంటకు సరిపడా యూరియా అందించండి మహాప్రబో... అంటూ ఒక్క బస్తా యూరియా కోసం రోడ్డు ఎక్కి ధర్నా చేయాల్సిన పరిస్థితి ఈ ప్రభుత్వంలో దాపురించిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మండలంలోని కొనసాగుతున్న చీదేళ్ల పిఎసిఎస్ కార్యాలయం వద్దకు రైతులకు అందించేందుకు 450 బస్తాలు దిగుమతి కాగ యూరియా బస్తాల కోసం విచ్చేసిన రైతులు పొద్దస్తమానంతో అర్థాకలితో పడి గాపులు కాశారు పంటల కోసం ప్రభుత్వం యూరియా బస్తాలు అందజేయాలని రైతులు శుక్రవారం మండల కేంద్రంలోని చీదెళ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం ఎదుట ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది రోజులుగ యూరియా కోసం పడరాని పాట్లు పడుతున్నామని పనులు వదిలిపెట్టుకొని విక్రయ కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు యూరియా లేక పొలాలు ఎర్ర ఎర్రబారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు మండలంలోని పంటలు సాగుచేసిన రైతులకు ఎంత మేరకు యూరియా అవసరమవుతుందో పై అధికారులకు, ప్రభుత్వానికి నివేదిక అందించడంలో విఫలమయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు ఈ ప్రభుత్వానికి రైతుల కష్టాలు పట్టవా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు గత 15 రోజులుగా యూరియా కోసం ఇబ్బంది పడుతుంటే ముందే రాష్ట్రానికి కావాల్సిన కోటాను సమకూర్చుకోవాల్సిన ప్రభుత్వం సమకూర్చకపోవడంతో తమకు ఈ కష్టాలు తప్పడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు సమాచారాన్ని అందుకున్న పోలీసులు రంగ ప్రవేశం చేసి ఎస్సై కస్తాల గోపికృష్ణ జోక్యం చేసుకొని వ్యవసాయ అధికారులతో మాట్లాడి అందుబాటులో ఉన్న 440 యూరియా బస్తాలను అందజేస్తామని, మరి కాసేపట్లో మరో 250 బస్తాల యూరియా వస్తుందని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు అనంతరం ఎస్సై పర్యవేక్షణలో పోలీస్ సిబ్బంది శాంతియుత వాతావరణంలో రైతులకు యూరియా అందించడంలో కృషి చేశారు ఈ కార్యక్రమంలో పెన్ పహాడ్, చీదెళ్ల, పొట్లపహాడ్ తదితర గ్రామాల రైతులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు ఉద్యోగికి ఘనంగా బదిలీ వీడ్కోలు సన్మానం



**పెన్ పహాడ్ సెప్టెంబర్ 12 (మనం న్యూస్):** స్థానిక తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంకులో మండల ప్రజలకు క్యాషియర్గా సేవలందించి బదిలీపై వెళ్తున్న బ్యాంకు ఉద్యోగి బి ప్రశాంత్ ను బ్యాంకు మేనేజర్ ప్రమోద్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ ప్రశాంత్ 2021 నుండి గత నాలుగున్నర సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందించి నిజాంబాద్ జిల్లాకు బదిలీపై వెళ్తున్నట్లు తెలిపారు ప్రభుత్వ ఉద్యోగులు ఎక్కడ సేవలందించిన ప్రజల మన్ననలు పొందాలని అదేవిధంగా ప్రశాంత్ కూడా అక్కడ ప్రజలకు ఉత్తమ సేవలందించి మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు అంతకుముందు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఏపిఎం అంజయ్య, బ్యాంక్ ఫీల్ ఆఫీసర్ రవి, ఎమ్మెస్ అకౌంటెంట్ స్వరూప, బ్యాంకు సిబ్బంది సైదులు, బ్యాంకు మిత్ర ఒగ్గు సుధ సోమన్న, వివోఏలు సిహెచ్ మమత, సరిత, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి ప్రాణదాతలుగా నిలవండి



### 29వ సార్లు రక్తదానం చేసిన సామాజికవేత్త బాబు నాయక్

**గరిడేపల్లి,సెప్టెంబర్ 12,(మనం న్యూస్):** ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని సామాజికవేత్త బాబు నాయక్ అన్నారు.శుక్రవారం మండలంలోని తన స్వగ్రామైన గార కుంట తండా గ్రామానికి చెందిన ధరావత్ నాగేశ్వరరావు కి ఓపెన్ హార్ట్ సర్జరీ కారణంగా బి నెగిటివ్ బ్లడ్ అవసరం కావడంతో హైదరాబాద్ కేర్ హాస్పిటల్ కి వెళ్లి రక్తం అందించినట్లు తెలిపారు.ఆపదలో ఉన్నవారికి ఇప్పటికీ 29 సార్లు రక్తదానం చేసినట్లు ఆయన పాత్రికేయులకు తెలిపారు.బాబు నాయక్ మాట్లాడుతూ పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూనే నాకున్న ఖాళీ సమయంలో పలు సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.పేద,ధనిక,కులము,మతము అనే బేధం లేకుండా సేవ చేయడంలో తనకు తన కుటుంబానికి ఆనందంగా ఉందని ఆయన తెలిపారు.



# రెండు ఇసుక ట్రాక్టర్ల సీజ్

**పెన్ పహాడ్ సెప్టెంబర్ 12 (మనం న్యూస్):** అనుమతి లేకుండా ఇసుక అక్రమరవాణా చేస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుబడి చేసి శుక్రవారం సీజ్ చేసినట్లు ఎస్సై కాస్తాల గోపికృష్ణ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా దొసపహాడ్ గ్రామ శివారులో ఖీఖీ 05 ృ 9406 ఐచర్,ఖీఖీ05ఙఊ2495 స్వరాజ్ రెండు ట్రాక్టర్లను గుర్తించడం జరిగిందని ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా మూసీ నది నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నట్లు గుర్తించి పట్టుకొని చేసి కేసు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు అక్రమంగా ఇసుక రవాణా చేస్తే వాల్టా చట్టం ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్



**అనంతగిరి సెప్టెంబర్ 12 (మనం న్యూస్ )** మండల పరిధిలోని గోండ్రియాల గ్రామం లో ఇటీవల కాలంలో మరణించిన వారి కుటుంబసభ్యులను కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పరామర్శిచినారు. వారిని ఉద్దేశించి ఈ కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని వారి కష్టాల్లో తోడుగా ఉంటామని అన్నారు.వారి వెంట ఆఖిల పార్టీ మండల అధ్యక్షులు నల్లా భూపాల్ రెడ్డి నేలకుర్తి హనుమంత రావు చిన్న వెంకయ్య ,బట్టు భిక్షం ,నెలకుర్తి ఉపేందర్ ,గంగూరి నందు ,చిన్న నాగయ్య ,భద్రయ్య, నెల్లూరు వెంకటయ్య, లింగయ్య , రాంబాబునాయక్ లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# నానోకు మొగ్గు చూపని రైతులు

**మొదటి పేజీ తరువాయి**

మండలంలో ఖరీఫ్ సాగు ఊపందుకుంటుంది. వివిధ పంటల్లో దశలవారీగా ఉపయోగించే యూరియా కొరత అన్నదాతలను తీవ్రంగా వేధిస్తుంది. ఈ క్రమంలో నానో (ద్రవరూపం) యూరియా పై దృష్టి సారించాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. దీనితో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించవచ్చు అని పేర్కొంటున్నారు. ఇందుకోసం రైతులకు అడపాదడపా అవగాహన కల్పిస్తున్నారు. ప్రస్తుతం ఖరీఫ్ లో అంచనాల మేరకే వరి ఇతర పంటలు సాగవుతున్నా ఎరువుల విక్రయ కేంద్రాల వద్ద రోజుల తరబడి రైతులు నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది. మరోవైపు రసాయన ఎరువుల వినియోగం పెరిగిపోయింది. అధిక దిగుబడుల పేరుతో రైతులు ఎక్కువగా వీటిని వినియోగిస్తున్నారు. ఖరీఫ్ లో ప్రధానంగా వరి , పత్తి, కంది తదితర పంటలను రైతులు సాగు చేస్తుంటారు. వ్యవసాయ అధికారుల లెక్క ప్రకారం ఎకరం వరి పంటకు మూడు దఫాలుగా 90 కిలోల (రెండు బస్తాలు) యూరియా మాత్రమే వాడాలి. పంటల ఉత్పత్తికి రైతులు మోతాదుకు మించి యూరియా డీఏపి ఎరువులను వాడుతున్నట్లు వ్యవసాయ అధికారుల పరిశీలనలో వెల్లడైంది. గుళికల రూపంలో ఉండే యూరియా, డీ ఏ పి స్థానంలో ద్రవరూప నానో యూరియా, డీఏపీలను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. వీటిపై రైతుల్లో అవగాహన లేక ఉపయోగించలేకపోతున్నారు. నానో (ద్రవ రూపం) యూరియా, డీఏపీ ని వినియోగిస్తే మేలు చేకూరుతుందని వ్యవసాయ అధికారులు రైతులకు వివరిస్తూ అవగాహన కల్పిస్తున్నారు.

### మండలంలో సుమారు 35 వేల ఎకరాల్లో సాగు...

ఈ వానాకాలం సీజన్ లో మండల వ్యాప్తంగా మొత్తం సుమారు 35 వేల ఎకరాలలో వివిధ వ్యవసాయ పంటలు సాగవుతున్నాయి. సుమారు మరో 170 ఎకరాలలో పండ్ల తోటలను రైతులు సాగు చేస్తున్నారు. వ్యవసాయ పంటల్లో వరి సుమారు 31 వేల ఎకరాలలో, పత్తి 2వేల ఎకరాలలో, కంది 100 ఎకరాలలో, పెసర 20 ఎకరాలలో అన్నదాతలు సాగు చేస్తున్నారు.

### తక్కువ ధరకే నానో యూరియా లభ్యం..

ప్రభుత్వం రైతుసేవా కేంద్రాల ద్వారా బస్తా యూరియా ధర సుమారు 266 రూపాయలకు విక్రయిస్తుంది. అదే బయట మార్కెట్లో 300 నుంచి 370 వరకు అమ్ముతున్నారు. ఇంటికి తీసుకురావడానికి మరి కొంత ఖర్చు అవుతుంది. అదే నానో యూరియా 500 మిల్లీ లీటర్ల డబ్బా ధర మార్కెట్లో 225 రూపాయల నుంచి 230 రూపాయల వరకు విక్రయిస్తున్నారు. ఎకరాకు 500 మిల్లీ లీటర్లు సరిపోతుంది. ప్రస్తుతం డీ ఏ పి బస్తాలు 1350 రూపాయలకు విక్రయిస్తుండగా బయట మార్కెట్లో 1500 లకు వరకు అమ్ముతున్నారు. అదే నానో డీఏపీ లీటర్ ధర 6వందల రూపాయలు మాత్రమే.

### నానో ఎరువులతో ఉపయోగాలు..

ఈ నానో ఎరువుల వాడకంతో భూసారం పెరుగుతుంది. నాణ్యమైన దిగుబడులకు అవకాశం ఉంటుంది. నత్రజని, భాస్వరం, పొటాషియం, సూక్ష్మ పోషకాలైన జింకు సమృద్ధిగా అందుతాయి. ఈ యూరియా ద్రవ రూపంలో ఉండడంతో ఆకులపై పిచికారి చేసినప్పుడు రంధ్రాల ద్వారా సులభంగా లోనికి వెళుతూ మొక్క యొక్క అన్ని భాగాలకు చేరుకుంటుంది. నానో యూరియా కణాలు చిన్నవిగా ఉండటంతో పంటకు 80శాతం కన్నా ఎక్కువగా చేరుతుంది.

# ఉప ఎన్నికలు రావడం ఖాయం

- పిరాయింపు ఎమ్మెల్యేల కుంటి సాకు ప్రజలు నమ్మరు
- జాతీయ జెండాను అవహేళన చేసే విధంగా మాట్లాడటం విడ్డూరం
- విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి

**సూర్యాపేట, సెప్టెంబర్ 12 (మనం ప్రతినిధి):** పార్టీకి నమ్మకద్రోహం చేసి ప్రజల తీర్పును అగౌరపరుస్తూ పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు ఖాయమని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో మీడియాతో పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ...దింపుడుగల్లం ఆశలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల సమాధానాలు చాలా బలహీనంగా ఉన్నాయి అని స్పీకర్ కు సమాధానంలో పార్టీ మారలేదని చెప్పడం సిగ్గుచేటని .రేవంత్ ను కలిసింది కేవలం నియోజకవర్గ అభివృద్ధి కోసం అంటే నమ్ముతారా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ కప్పింది పార్టీ జెండా కాదు.. జాతీయ జెండా అని చెప్పడం హాస్యాస్పదం అంతేకాకుండా జాతీయ జెండాను అవహేళన చేయడం సరి కాదని హితువు పలికారు.దొంగతనం చేసి తప్పించుకోలేని స్థితిలో ఎమ్మెల్యేలు ఉన్నారని ఇప్పటికే పార్టీ విశ్వాసం కోల్పోయింద్రు.నమ్మిన పార్టీకి, ప్రజలకు ద్రోహం చేసిన ఎమ్మెల్యేలను ప్రజలు ఎప్పటికీ క్షమించరన్నారు.కోట్లాది మంది ప్రజలకు గంతలు కట్టే ప్రయత్నం చేస్తున్నారు..కెసిఆర్ పై నమ్మకమున్నప్పుడు నోటీసులు వచ్చినప్పుడు కేసీఆర్ దగ్గరకే రవాలికదా మరి ఎక్కడికి వెళ్లారో ఎమ్మెల్యేలు సమాధానం చెప్పాలన్నారు.రేవంత్ రెడ్డి ఇంటికేందుకెళ్లినారో సరైన సమాధానం చెబుతారా..ఇచ్చిన గడువు లోపు స్పీకర్ కు సమాధానం ఇస్తాం..ప్రజల ముందు అడ్డంగా దొరికిన దొంగలు వీళ్లు... ఎవరో కాపాడుతారానుకుంటే.. అది వాళ్ళ తెలివి తక్కువ తనమే అన్నారు.రేవంతే కాదు కదా వీళ్ళను ఇంకా ఎవరూ కాపాడలేరు..వాళ్ళను డిస్కాలిఫై చేయడం ఖాయం అని స్పష్టం చేశారు. త్వరలో ఉప ఎన్నికలు రావడం.. ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయం మనీ జోస్యం చెప్పారు మిమ్మల్ని రాజకీయంగా శాశ్వతంగా బొంద పెడితే ఎందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు ఉప్పల ఆనంద్ వై వెంకటేశ్వర్లు గ్రంథాలయ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ మద్ది శ్రీనివాస్ యాదవ్. బూర బాల సైదులు తదితరులు ఉన్నారు.




# కస్తూరి నర్సయ్యను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**చిలుకూరు సెప్టెంబర్12(మనం న్యూస్):** మండలానికి చెందిన సీనియర్ నాయకులు కస్తూరి నర్సయ్యఇటీవల తీవ్రఅనారోగ్య సమస్యతో హాస్పిటల్లో చేరి ఇంటికి వచ్చిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ ఇంచార్జ్,మాజీ శాసనసభ్యులు మల్లయ్యయాదవ్ పరామర్శించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జానకి రామాచారి, మాజీ జిల్లా కో ఆప్షన్ జానిమియ్యా, సోసైటి చైర్మన్ అలసగాని జనార్ధన్,తాళ్లూరి శ్రీనివాస్, బెల్లంకొండ సైదులు, మైనార్టీ అధ్యక్షులు పాషా, కార్యదర్శి షేక్ మీరా, అమరగాని .లింగరాజు, మాదారపుశ్రీను ,నర్సయ్య,శ్రీను,కాలితిరిపి.బిక్షం,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజా ఉద్యమా నేత ఏచూరి కి ఘన నివాళి

**ప్రజా ఉద్యమ దిక్సూచి ఏచూరి**

**గరిడేపల్లి,సెప్టెంబర్ 12,(మనం న్యూస్):** ప్రజా ఉద్యమ నేత మేధావి ఏచూరి సీతారాం ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సి.పి.ఎం సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య,ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు సుందరి రమాదేవి అన్నారు.మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో సుందరి భిక్షమయ్య భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా వారు పాల్గొని మాట్లాడారు.ప్రజా క్షేత్రంలో ఉద్యమాలే ఊపిరిగా పీడిత ప్రజల ఆశయ సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు మేధావి కామ్రేడ్ ఏచూరి సీతారాం అన్నారు.ప్రజా ఉద్యమ నిర్మాణమే ఆయనకు మనము సమర్పించే ఘనమైన నివాళి అన్నారు.దేశంలో పెరుగుతున్న కుల మత రాజకీయాలపై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.ఏచూరి ఆశయ సాధన కోసం ముందుకు సాగుతామన్నారు.సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం పార్టీ కార్యాలయం ముందు ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు.కార్యక్రమంలో శాఖ కార్యదర్శిలు బొల్లెపల్లి శ్రీనివాస్,సుందరి వీర రాఘవయ్య,కమిటీ సభ్యులు ఎల్లవల నారాయణ,బొమ్మ కంటి వెంకయ్య,ఆవుల సైదులు,పెండెం ధనమూర్తి,పాలెల్లి జంగయ్య,భూతం నాగరాజు,మేరీగ శ్రీనివాస్,కొండ నరసయ్య,పాలెల్లి సూరయ్య,కొత్తకొండ సైదులు,నెంబర్ బోయిన వెంకన్న,దొంతగాని లక్ష్మయ్య,ఇండ్ల వెంకటేష్,రుద్రరాజు,గూడెపు శ్రీనివాస్,కొత్త కొండ వినయ్,భూతం సరిత,ఎల్లావుల పిచ్చమ్మ,బండారు జ్యోతి,ధరావత్ నాగమ్మ తదితరులు పాల్గొన్నారు

